సివిల్ సర్వీసెస్‌పై నేడు అవగాహన సదస్సు

సిటీబ్యూరో, సెప్టెంబర్ 11 (నమస్తే తెలంగాణ): సివిల్ సర్వీసెస్‌కు ప్రిపేరయ్యే అభ్యర్థులకు పరీక్ష విధివిధానాలపై అవగాహన కల్పించే దిశగా నమస్తే తెలంగాణ, తెలంగాణటుడే, రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ సంయుక్త ఆధ్వర్యంలో నేడు ఉచిత అవగాహనాసదస్సు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 11 నుంచి ఒంటి గంట వరకు గండిపేటలోని సీబీఐటీ కళాశాలలో నిర్వహించనున్న ప్రారంభోత్సవ సదస్సుకు యూపీఎస్‌సీ 2014 అచీవర్, మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వివేకానంద ముఖ్యఅతిథిగా హాజరై అభ్యర్థులకు ప్రిపరేషన్‌కు సంబంధించి దిశానిర్దేశం చేస్తారు. రాబోయే రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 25 కళాశాలల్లో సెమినార్లు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అభ్యర్థులు తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి రిఫ్లెక్షన్స్ ఐఏఎస్ అకాడమీ నిర్వాహకులు అందుబాటులో ఉంటామని అకాడెమీ డైరెక్టర్ రమణ ముప్పాల తెలిపారు. కార్యక్రమంలో సీబీఐటీ ప్రిన్సిపాల్ ప్రొ.సీవీ నర్సింహులు, తెలంగాణటుడే ఎడిటర్ కె.శ్రీనివాసరెడ్డి పాల్గొంటారు.

ఏకదంతుడికి పూజలు

- అన్నదానాలు, పూజలతో మండపాల కళకళ
- పూజలు నిర్వహించిన ప్రముఖులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 11: రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి ఆ పార్టీ నాయకులు పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గణేశుడి కృపతో ప్రజలందరు సంతోషంగా ఉండాలని కోరారు. పూజలు నిర్వహించిన వారిలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డీసీసీబీ డైరెక్టర్ బుర్కుంట సతీశ్, ప్రధాన కార్యదర్శి మంచర్ల మోహన్‌రావు, శంకర్‌రెడ్డి, చిన్నగండు రాజేందర్, వెంకట్‌రెడ్డి, కత్తుల జనార్దన్, కుమార్, రాజునాయక్‌తో పాటు పలువురు ఉన్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 25 వార్డుల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో నవరాత్రి ఉత్సవాలను వైభవంగా జరుపుకుంటున్నారు. శంషాబాద్ మండలంలోని నర్కూడ, కవ్వగూడ, సుల్తాన్‌పల్లి, మల్కారం, పెద్దషాపూర్, కాచారం, చౌదర్‌గూడ, పెద్దగోల్కొండ, చిన్నగోల్కొండ గ్రామాల్లో వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు.

బీఆర్ఎస్ రంగారెడ్డి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజలో పాల్గొన్న నాయకులు

ఎమ్మెల్యేకాలనీలో అన్నదానం

ఖైరతాబాద్: బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్యేకాలనీలోని తన నివాసం వద్ద నవరాత్రోత్సవాల సందర్భంగా గణపతి మండపం వద్ద ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఆయన కుమారుడు నిఖిల్ చంద్రతో కలిసి అన్నదానం చేశారు. కృష్ణ, నవీన్, సాత్విక్ రాజు, ప్రసాద్, శ్రీను, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

గణనాథుడికి పూజలు

మైలార్‌దేవ్‌పల్లి: మైలార్‌దేవ్‌పల్లి, అత్తాపూర్ డివిజన్ల పరిధిలోని పలు బస్తీలు, కాలనీల్లో భారీ ఎత్తున గణనాథులను ప్రతిష్ఠించారు. మండపాల వద్ద సాయంత్రం కాగానే ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంటుంది. వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. భజన బృందాల ఆధ్వర్యంలో భజన కార్యక్రమాలను ఏర్పాటు చేయించి భక్తిగీతాలు ఆలపిస్తున్నారు. జాగరణ కార్యక్రమాలతో మండపాలు సందడిగా మారుతున్నాయి. రాత్రి స్వామి వారి పూజల అనంతరం అన్నదానం, తీర్థప్రసాదాల వితరణ చేపడుతున్నారు.

మైలార్‌దేవ్‌పల్లి మండపంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

వెంగళరావునగర్‌లో అన్నదానం

వెంగళరావునగర్: వెంగళరావునగర్ గణేశ్ మండపం వద్ద జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని కన్స్యూమర్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం జాతీయ కార్యదర్శి పీవీ రవిశేఖర్‌రెడ్డి ప్రారంభించారు.

అన్నదానం చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్

జూబ్లీహిల్స్: యూసుఫ్‌గూడ డివిజన్‌లో వినాయక మండపంలో పూజల్లో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్‌ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు.

జూబ్లీహిల్స్ డివిజన్ దుర్గాభవానినగర్‌లో బ్లాస్టర్ యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక పూజల్లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్ పాల్గొన్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

అత్తాపూర్‌లోని న్యూస్టార్స్ భక్త సమాజం ఆధ్వర్యంలో లక్ష్మీగణపతి రుద్రహోమంలో పాల్గొన్న సమాజం సభ్యులు

వెంగళరావునగర్‌లో అన్నదానంలో పాల్గొన్న పీవీ రవిశేఖర్‌రెడ్డి

జూబ్లీహిల్స్ డివిజన్ వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

యూసుఫ్‌గూడ డివిజన్ వినాయక మండపంలో పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

రైతుల సంక్షేమానికి కృషి

రైతులకు చెక్కులు పంపిణీ చేస్తున్న చైర్మన్ దవాణాకర్‌గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 11: రైతు సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు చిన్నగోల్కొండ సహకార సంఘం చైర్మన్ దవాణాకర్‌గౌడ్ తెలిపారు. బుధవారం మండలంలోని చిన్నగోల్కొండ సహకార సంఘం కార్యాలయంలో పలువురు రైతులకు రూ.20లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రుణాలు ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటున్నట్టు వివరించారు. సన్నకారు రైతులకు ఆర్థిక ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. రైతులకు రుణాలు ఇచ్చి ఆదుకోవడంతో పాటు వారికి విత్తనాలు, ఎరువులు సబ్సిడీపై అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో డైరక్టర్ మంచర్ల మోహన్‌రావు, దేవేందర్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, విజయలక్ష్మి, రూప, బాల్యనాయక్, సీఈవో యాదయ్య, సిబ్బంది సురేశ్, మధుమతి, జగపతిబాబు, రైతులు శ్రీలక్ష్మి, మైసయ్య, సిద్ధులు, ఎం.ప్రవీణ్, శివారెడ్డి ఉన్నారు.

నర్సింగ్ ఆఫీసర్లను పర్మినెంట్ చేయాలి

హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 11: రాష్ట్ర వ్యాప్తంగా ఏండ్ల తరబడి ఎన్‌హెచ్ఎం పథకంలో భాగంగా ప్రభుత్వ దవాఖానల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్లను వెంటనే పర్మినెంట్ చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ, ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ నర్సింగ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు కొట్టల నిశాంతి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్‌ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో యూనియన్ రాష్ట్ర జనరల్ బాడీ సమావేశం జరిగింది. వారు మాట్లాడుతూ నర్సింగ్ ఆఫీసర్లను కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిన సందర్భంలోనే రూల్ ఆఫ్ రిజర్వేషన్, మెరిట్ ఆధారంగా ఎంపిక చేశారన్నారు. కరోనా లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను లెక్కచేయకుండా అండగా ఉండి వైద్య సేవలందించి ప్రాణాలను కాపాడారని తెలిపారు. కాంట్రాక్ట్ చట్టం ప్రకారం నెలకు రూ. 36,750 ఇవ్వాల్సి ఉండగా రూ.29, 900 మాత్రమే చెల్లిస్తూ ప్రభుత్వం శ్రమ దోపిడీకి గురిచేస్తుందని విమర్శించారు. బకాయి ఉన్న వేతనాలను తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్.బాలసుబ్రమణ్యం, నేతలు సునీత, జలీల్పా, డి.సంధ్య, శ్వేత, స్రవంతి, కవిత, సుజాత, సంగీత, జ్యోతి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షుడికి సత్కారం


హైదర్‌గూడలో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను సత్కరిస్తున్న దామోదర్‌గౌడ్

హిమాయత్‌నగర్, సెప్టెంబర్ 11: నూతనంగా టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహేశ్‌కుమార్‌గౌడ్ నియమితులైన సందర్భంగా బుధవారం హైదర్‌గూడలో రెస్టారెంట్ అండ్ బార్ లైసెన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. దామోదర్‌గౌడ్ కలిసి పూలబోకేను అందించి శాలువాతో ఘనంగా సత్కారించారు. కార్యక్రమంలో గౌరవ సలహాదారుడు బి.బాలరాజ్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు జి.విజయ్‌కుమార్ గౌడ్, ఉపాధ్యక్షులు పి.రాజాగౌడ్, ఇ.రామకృష్ణగౌడ్, సభ్యులు నర్సింగ్, తిరుపతిగౌడ్, మోహన్‌గౌడ్ పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్

వెంగళరావునగర్, సెప్టెంబర్ 11: చిన్నారులు కూచిపూడి నృత్యంలో అదరగొట్టారు. గణేశ్ ఉత్సవాల్లో భాగంగా సిద్ధార్థనగర్ కమ్యూనిటీ హాల్లో శ్రీకృతి కూచిపూడి డ్యాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో లలితా రమేశ్ శిశ్యబృందం చిన్నారులు చేసిన నృత్యలు మంత్రముగ్ధుల్ని చేశాయి. సంప్రదాయ నాట్య కళలో చిన్నారులైన నర్తకిమణులు భళా అనిపించారు. చిన్నారులకు మొమెంటోలు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్వాడా

బాబుల్‌రెడ్డినగర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషన్ పక్వాడాలో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్ 11: పోషకాహారంతోనే మహిళలు, పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని మైలార్‌దేవ్‌పల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శేరిలింగంపల్లి ప్రాజెక్ట్ మైలార్‌దేవ్‌పల్లి సెక్టార్ బాబుల్ రెడ్డినగర్ అంగన్‌వాడీ-2లో బుధవారం పోషన్ పక్వాడా కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మహిళలు, గర్భిణులు, కిశోర బాలికల్లో ఉన్న రక్తహీనత శాతాన్ని తగ్గించేందుకు అంగన్‌వాడీ టీచర్లు కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సీడీపీవో జి.కవిత, నవయువ యూత్ క్లబ్ ఉపాధ్యక్షుడు రమేశ్ రెడ్డి, అంగన్‌వాడీ టీచర్లు అనిత, కనకవ్వ, మాధవి, రత్నకుమారి పాల్గొన్నారు.

రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఓయూ పరిధిలోని వివిధ కోర్సుల పరీక్ష ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. బీఈడీ (సీబీసీఎస్) మొదటి సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫలితాలతోపాటు దూరవిద్య ద్వారా అందించే పీజీడీసీఏ రెండో సెమిస్టర్ మెయిన్, మొదటి, రెండో సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు మెమోలను మూడువారాల తరువాత తీసుకోవాలన్నారు. పీజీడీసీఏ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల18లోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుముతో 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈ నెల 18 లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించా రు. బీఈడీ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు ఒక్కో పేపర్‌కు రూ.700 చొప్పు న చెల్లించి ఈ నెల 19 వరకు, రూ.200 అపరాధ రుసుముతో 20 వరకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఈ నెల 26 వరకు ఒక్కో పేపర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి దరఖాస్తు చేసుకోవచ్చన్నా రు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని పేర్కొన్నారు.

విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికితీయాలి

శంషాబాద్ రూరల్, సెప్టెంబర్ 11: విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికితీయడం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నట్లు అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) డైరక్టర్ గుజ్జు మనుశ్రీ అన్నారు. బుధవారం శంషాబాద్ మండలంలోని వర్ధమాన్ ఇంజినీరింగ్ కళాశాలలో రెండు రోజుల పాటు జరిగే అఖిల భారత సాంకేతిక విద్యామండలి బూట్ క్యాంఫ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాల విద్యార్థుల ఆలోచనలకు పదును పెడుతూ వారు ఆవిష్కరణ నైపుణ్యతను పెంపొందించే విధంగా క్యాంఫ్ ఉపయోగపడుతుందన్నారు. పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న వివిధ ప్రోత్సాహకాలను వివరించారు. ఇన్నోవేషన్ సెంటర్ మేనేజర్ రాజీవ్, రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ జాయింట్ డైరక్టర్ వెంకటనరసమ్మ మాట్లాడుతూ సంప్రదాయ విద్యను డిజిటల్ విద్యగా మార్చే క్రమంలో పీఎం శ్రీస్కూల్స్ ఎంతో మెరుగ్గా పని చేస్తున్నాయని అన్నారు. ఏఐసీటీఈ అసిస్టెంట్ ఇన్నోవేషన్ డైరక్టర్ డాక్టర్ ఎలంగోపన్ కరియప్పన్, హైదరాబాద్ ఇండోవేషన్ సెంటర్ మేనేజర్ డాక్టర్ భీమారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లోని ఆలోచన విధానాన్ని పెంపొందించే విధంగా ఆవిష్కరణలు చేసేందుకు 29 జూలై 2025లో నిర్వహించే స్కూల్ ఇన్నోవేషన్ మారథాన్‌లో ఆవిష్కరణ చేస్తామన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జేవీఆర్ రవీంద్ర, నోడల్ కోఆర్డినేటర్లు ఎస్.రాజేందర్, సాయిసుధీర్, శంషాబాద్ ఎంఈవో లక్ష్మణ్‌నాయక్ విద్యార్థులు పాల్గొన్నారు.

మనుశ్రీని సన్మానిస్తున్న రాష్ట్ర విద్యాశాఖ అధికారులు

రక్తదాన శిబిరానికి విశేష స్పందన

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 11: బోరబండ డివిజన్ సాయిబాబానగర్‌లో బుధవారం నిర్వహించిన రక్తదాన శిబిరానికి మంచి స్పందన లభించింది. తలసీమియాతో బాధపడుతున్న వారికి రక్తాన్ని అందించే ఉద్దేశంతో ఖమ్మం పట్టణానికి చెందిన 'సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ' ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో మొత్తం 48మంది దాతలు రక్తదానం చేశారు. తెలంగాణ వ్యాప్తంగా తలసీమియా వ్యాధితో చాలా మంది బాధపడుతున్నారని, సకాలంలో రక్తం లభించగా అనర్థాలు జరుగుతున్నాయని నిర్వాహకులు పేర్కొన్నారు. అంతకుముందు సాయిబాబానగర్‌లో తలసీమియా వ్యాధి, రక్తదానం ఆవశ్యకత గురించి వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. బస్తీ అధ్యక్షుడు రమేశ్‌నాయక్, రమేశ్, శోభన్‌బాబు, నవీన్‌నాయక్, ఉదయభాస్కర్, రవిచంద్ర, అనిత, వంశీ తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో రక్తదానం చేస్తున్న దాతలు

రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు బాలకోటిరెడ్డి

రక్తదానం అభినందనీయం

జూబ్లీహిల్స్: ప్రతిరోజు రక్తం అందితేనే మనుగడ సాధించగలిగే తలసీమియా వ్యాధిగ్రస్తుల కోసం రక్తదాన శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ అధ్యక్షుడు బాలకోటిరెడ్డి అన్నారు. బుధవారం నగరంలో రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్, తలసీమియా సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నిర్వాహకుడు కాంచం నాగరాజు మాట్లాడుతూ తలసీమియా సికిసెల్ ఎనీమియాతో బాధపడుతున్న చిన్నారులకు సరైన సమయంలో రక్తం దొరక్క ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వారికి అండగా నిలిచేందుకు రక్తదాతలు ముందుకురావాలని కోరారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రాంప్రసాద్, పబ్లిక్ ఇమేజ్ డైరెక్టర్ వెంకట నరసింహారెడ్డి, రోటరీ క్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్ రొటేరియన్లు విసిరెడ్డి లక్ష్మి, మధుకర్ రంజన్ పాల్గొన్నారు.

బీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

ఖైరతాబాద్, సెప్టెంబర్ 11: బీసీ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని తెలంగాణ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ గౌరవ అధ్యక్షుడు దేవళ్ల సమ్మయ్య కోరారు. నూతనంగా బీసీ కమిషన్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన జి.నిరంజన్, సభ్యులు బాలలక్ష్మి, టి.సురేందర్‌ను బుధవారం కమిషన్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సమగ్ర కులగణన జరిపించాలని, బీసీ ఉద్యోగులకు జరుగుతున్న అన్యాయాలు, ఈడబ్ల్యూఎస్, వివిధ సంస్థల్లో ఉద్యోగుల పోస్టింగ్‌లో వివక్షత, నామినేటెడ్ పదవుల్లో ప్రాధాన్యత అంశాలను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జనాభా దామాషా ప్రకారం ఉద్యోగ నియామకాలు, పోస్టింగ్‌లో అన్యాయం జరుగకుండా చూడాలని కోరగా, చైర్మన్ సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. వారి వెంట తెలంగాణ బీసీ ఎంప్లాయిస్ ఫెడరేషన్ సతీశ్ కొట్టె, ఉపాధ్యక్షుడు విజయ్, కార్యదర్శులు వినోద్ కురువ, రవీందర్, చీఫ్ ఇంజినీర్ చక్రపాణి, సూపరిండెంటింగ్ ఇంజినీర్ ఎ.శంకర్, భద్రయ్య తదితరులు ఉన్నారు.

డీసీఎం బీభత్సం

మైలార్‌దేవ్‌పల్లి, సెప్టెంబర్11: మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలో ఓ డీసీఎం బీభత్సం సృష్టించింది. బుధవారం ఉదయం కాటేదాన్‌లోని సిటిజన్ కాంట సమీపంలో డీసీఎం బ్రేక్‌లు ఫెయిల్ కావడంతో అదుపుతప్పి ఒక్కసారిగా పాదచారుల వైపు దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో రెండు ద్విచక్ర వాహనాలు ధ్వంసం కాగా.. ఓ మహిళకు గాయాలయ్యాయి. అలాగే, కిరాణా షాపు షెడ్ కూడా పాక్షికంగా ధ్వంసమైంది. స్థానికులు గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్ తెలిపారు.

దూరవిద్య ఎంసీఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 11: ఓయూ దూరవిద్యా కేంద్రమైన ప్రొఫెసర్ జి. రాంరెడ్డి సెంటర్ ఫర్ డిస్టెన్స్ ఎడ్యుకేషన్ (పీజీఆర్ఆర్‌సీడీఈ) ద్వారా అందించే ఎంసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఒక ప్రకటనలో తెలిపారు. ఎంసీ ఏ మొదటి, మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్షలను ఈనెల 20 నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని ఎంఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ ఫలితాలను విడుదల చేశారు.

లా కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ: ఓయూ పరిధిలోని వివిధ లా కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు తెలిపారు. ఎల్ఎల్ఎం, మూడేళ్ల ఎల్ఎల్బీ, మూడేళ్ల ఎల్ఎల్బీ ఆనర్స్, ఐదేళ్ల బీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీబీఏ ఎల్ఎల్బీ, ఐదేళ్ల బీకాం ఎల్ఎల్బీ కోర్సుల రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్ పరీక్ష ఫీజును ఈనెల 24లోగా చెల్లించాలని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో 28 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

PUBLIC NOTICE

Under the instructions of our clients we issuing this PUBLIC NOTICE to the General Public are hereby informed and cautioned that our clients have lost their **ORIGINAL REGISTERED SALE DEEDS bearing document Nos. (1) 7948 of 1996, in respect of Plot No. 207, admeasuring 1000 Sq.Yards, situated at Sy.No.11/19, 11/20, & 11/21, Khanamet Village, Seri Lingampally Mandal, Ranga Reddy District-TG (2) 7949 OF 1996 in respect of Plot No. 206, admeasuring 1000 Sq. Yards situated at Sy.No.11/19, 11/20, & 11/21, Khanamet Village, Seri Lingampally Mandal, Ranga Reddy District-TG both documents Registered at the office of the Joint Sub-Registrar-II, R.O. Ranga Reddy District** the said original documents has not been found and not traced out till date. If any person/s is possessing or holding the original title deed shall be liable and bound to return the said original document to us within ONE WEEK from the date of this publication. If any person or persons holding the such documents we shall initiate the legal action under the Court of Law.

Sd/- R. RATAN KUMAR
R. SANJEEV KUMAR
Advocates
14-9-758, Goshakut,
Jummerat Bazar,
Near:7 Temples, Hyderabad-TS
Pincode: 500 006.
Date: 11-09-2024.